# పద్మిని - ప్రకాశరావు

ఆ చదువుతూన్న పత్రికలోనే ప్రొఫెసరు గారు లీనమైపోవడంవల్ల పది నిమిషాలై బల్లమీద పెట్టిన కాఫీ అలాగే ఉండిపోయింది.

ఇది కని పెట్టి పద్మిని ఆయన దగ్గరకు వచ్చి అంది—"ఏమిటీ—అంత ఆసక్తితో చదువుతున్నారు?" అని.

"ఐపోయిందిలే—ఒక్క పేరా ఉంది...." ఆమెకేసైనా చూడకుండా అనేశారు ప్రొఫెసరుగారు.

ఒక్క రెండు నిమిషాల తర్వాత—

"శభాష్....రచన అంటే అలా ఉండాలి" అంటూ పత్రికని టేబిలుమీదకు సున్నితంగా గిరాటేశారు.

పత్రికలన్నా, కథానికలన్నా ఒళ్ళు తెలియని పద్మినికి తండ్రి అన్న మాటలు శరీరాన్ని గగుర్పొడిచాయి.

"అంత బాగుందాండీ కథానిక?... దేన్ని గురించి? రచయిత ఎవరు?" అంటూ గబగబా అడిగేసింది. పుస్తకాన్ని ఆమె తిరగేస్తూంటేనే ప్రొఫెసరుగారన్నారు—

"బాగుందా అని మెల్లిగా అంటావేమిటి? నిజంగా కథానిక అంటే అదే!" అని.

గబగబా పుటలు తిరగేస్తూంది పద్మిని.

"రచయిత ఎవరో కాదు—మీకో స్నేహితుడు ప్రకాశరావే" అంటూ బయటకు నడిచారు ప్రొఫెసరుగారు.

పద్మిని "ఇప్పుడే అక్కడే కూర్చుని కథానిక పూర్తి చెయ్యడం మొదలెట్టిందని వేరే చెప్ప నక్కర్లేదు.

మధ్యలో ఒకచోట ఆగి "వహ్-వా" అనుకుంది.

మరోచోట ఒక్కసారి కళ్ళు మూసుకుని "బ్యూటిఫుల్" అనుకుంది.

"ఇలాంటి రచన ఒక్కటి చాలదూ? ఎందుకు లక్ష చెత్తరికాలు? ఈమధ్య మరీ అన్యాయంగా వుంటున్నాయి కథానికలు. చెప్పిందే చెప్పడం, రాసిందే రాయడం—ఓహ్ హాయిగా! ఓ, అద్భుతం!" అనుకుంది మరోచోట.

. ఆ రచయితే ధన్యుడు అంటూ చివరకి రచయితకు కొందరక అక్షింతలు పడ్డాయి.

చదువుతూ పోతూంటే ఆమెలో కలిగిన అనుభూతుల్ని అనుభవంమీదనే తెలుసుకోడం సాధ్యం కాని, యితరత్రా వీలుపడని విషయంలా గోచరించింది.

చివరికి పరిపూర్ణమైన తృప్తితో ముగించింది కథానిక. యథార్థంగా ఆ రచన ఆమెలో ఏదో సంచలనం కలిగించింది.

* * *

"మీ స్టాక్ ఫైలు ఒకసారి యివ్వండి—కొన్ని రిఫర్ చేయవలసి వుంది" అంటూ ప్రకాశరావు బల్ల దగ్గరకొచ్చి అడిగింది పద్మిని.

ప్రకాశరావు ఒక్కసారి ఆమె కళ్ళల్లోకి చూశాడు. వెనువెంటనే ఎందుకో ఇక చూడలేకపోయాడు.

శ్రీ దంతుర్తి

చినరామచంద్రరావు

పద్మిని పెదాలనుంచి వెలువడ్డ ఆ మాటలు ఒక కొత్తరకం తొత్తరపాటును అతని కంద జేశాయి.

రేకలోంచి స్టాక్ ఫైలు తీసి ఆమె చేతికిచ్చాడు ప్రకాశరావు.

"మళ్ళీ యిప్పుడే యిచ్చేస్తాను...." అంటూ వెళ్ళిపోయింది పద్మిని.

పద్మిని ప్రకాశరావుతో మాట్లాడ్డం అదే ప్రథమం కాదు. అయినా యింతకుపూర్వం మాటలకూ, ఇప్పటి అర్థానికీ మధ్య యిది మిత్రమని చెప్పలేని ఒక అంతరార్థం గోచరించి నట్టైంది అతనికి.

ప్రకాశరావుకి ఎదురుగానే పద్మిని సీటు వుంటుంది. ఆమెది 'ఎస్టాబిష్మెంటు' సెక్షను. అందచందాల విషయంలో చెప్పుకోదగిన స్థానం ఆమె కున్నది. ఆమె సౌందర్యం గురించి ఎక్కువగా వ్రాయడం కంటె ఒక్క మాటలో చెప్పడం బాగుంటుంది—ప్రకాశరావు వ్రాసే అనేక కథానికలకు ప్రాణం ఆమె సౌందర్యమే నంటే చాలు. పద్మినిని చూస్తూ ఆఫీసులోని చాలామంది తోటి రోజూ రకరకాల వాతావరణాల్లో తిరుగాడుతూ, అయోమయపు ప్రపంచ పరిధి చుట్టూ పదివేలసార్లు ప్రదక్షిణం చేస్తూంటారు అన్నది సత్యదూరం కాదు. అందుకు కారణం కేవలం ఆమెలోని సౌందర్యమే అనడానికి వీలులేదు. నిజానికి ఆమె ఐశ్వర్యం కూడా అందుకు కారణం. ఈ రెండింటినీ కూడా ఒకేసారి సాధించిన అదృష్టవంతుని కోసం గులు కొందరున్నా—ఆ మెలోని మాధుర్యానికీ, విశాల దృక్పథానికీ వాళ్ళు ఆమెకు లొంగిపోతూంటారు.

పద్మిని కనిపిస్తే ఆమెకు 'వైజయంతీమాల' అని పేరు పెట్టాడు సినిమాల సుబ్బారావు.

"ఆమె కంఠే అని కే నవకు గావి గంధకి మాసం తీసిపోదు" అన్నాడు సముద్రం మీసాల సోమేశ్వరరావు.

"అబ్బే—ఇలాంటి పడి వయస్సులో వున్న వాళ్ళు ఆఫీసులో పని చేయడ మేమిటి?" అన్నాడు బాధలేని ఒక పిల్లల తండ్రి.

స్పష్టంగా చెప్పకుంటే ఇదీ పద్మిని 'పికరు'.

పోతే—ప్రకాశరావు విషయం. అతని గూర్చి స్పష్టంగా చెప్పడానికి వీలుపడదు.

అయితేనేం వైద్యుడిగా కాస్తో కూస్తో పేరు తెచ్చుకుని, డబ్బుగూపంలో మాత్రం ఏమీ వదిలి పెట్టకుండా సగమ పతించే ప్రకాశరావు తండ్రి—పదేళ్ళ కిందట. ఆ తర్వాత చింతసాపరుగాలు తల్లి. ప్రతిరోజు దృష్టాంత ఆమె అక్కై ఇబ్బందులూ, కష్టాలూ ఎరుగదుగాని ఆయన కేవల వైద్యుల్లో కష్టమొస్తాక మాత్రం చాలా వాటిని వదిలి మాసింది. ఈ నాటికి అలాంటి వాతావరణంలో మసులుతూండడంవల్ల ఆమెకు ఒక అలవాటైపోయింది. ప్రకాశరావు సంగతి వేరే చెప్పనక్కరలేదు. చిన్నప్పట్నుంచీ కష్టాల తోటలోనే ఆడుకుంటూ వచ్చిన అతగాడికి సుఖంమీదకి యిప్పుడు అంతగా ప్రీతి వుండదు. ఉన్నది సరిపోతుందంటూ, లేనిదానికోసం ఇతరుల్ని ఆడిపోయ్యక విరసతో గా ఇంటను పాట్లపడి, ఈ నోజుకి పట్టుదలతో నగ్గ రూపొందాడు. ప్రకాశ

రావుని యిలా చిత్రించి ఊహించుకోడం తేలికే కాదు గాని సమగ్రం మాత్రం కాలేదు. అతని యింటి పరిస్థితులను ఏకరుపెట్టడం చంద్రుడిలో మచ్చ చూపడం లాంటిది. కాకపోతే —అతనిలోని కొన్ని శక్తుల్ని చెప్పుకోకుండా ఉండలేం.

బెర్నార్డ్ షా, రవీంద్రులవంటి విశ్వకవి కాకపోవచ్చు గాని పోటీకి నిలబడగల రచనాశక్తి, భావనాపటిమా ప్రకాశరావులో ప్రస్ఫుటంగా ఉన్నాయి. రోజు రోజూ దిగ్గిపోయే పరిస్థితుల ప్రవాహంలో కంటికి కనపడే అనర్గళత్వ శక్తిని ఎత్తి ఎదుర్కొనే ధైర్యం అతని కుంది. కష్టాల్లోనే సంతోషంగా వుండగలగడం అతడు ఏనాడో నేర్చుకున్న విద్య. అతన్ని చూసినవాళ్ళకి అతడు లేమి ననుభవిస్తున్నట్లు గోచరించదు. ఒక వేళ గోచరించినా అతని పరిస్థితుల్లోని ఏ పాటికవంతో మాత్రం గోచరిస్తుంది. దానికి కారణం లేకపోలేదు. అతని చిరునవ్వు ముఖం అటువంటిది. ప్రకాశరావు దుస్థితిని కొలవడానికి సామాన్యుల కొలతబద్దలు ఉపకరించవ్. అతణ్ణి అర్థం చేసుకోవాలంటే ఇంకో ప్రకాశరావు పుట్టాలి. చాలీచాలని జీతపు రాళ్ళతో పోషించవలసిన ఇద్దరు చెల్లెళ్ళనీ, చదువుకొంటున్న యిద్దరు తమ్ముళ్ళనీ, పరమ పావని తన తల్లినీ పోషించుకుంటూ ప్రపంచానికి లొంగకుండా ఆదర్శంగా నిలుస్తున్నాడు.

విద్యుత్ప్రకాశంతో అవసరం లేదు గాని అధమం హరికేన్ లాంతరులో పరిశుద్ధా చదువుతున్నా ఈపాటికి పదిరెట్లు సారస్వత లోకానికి సహాయపడి ఉండేవాడు ప్రకాశరావు. వందలూ వేలూ ఎవరూ గుమ్మరించనక్కర లేదు గాని తనను ఆదరించేవారైనా ఎవరైనా ఉంటే ఈపాటికి ప్రకాశరావు ప్రపంచంలో ఒక వెలుగు వెలిగేవాడు. అతణ్ణి పోషించుకున్న పెద్ద మనుష్యులేనా ఉండి ఉంటే ఈపాటికి అతడూ ఒక ఇంటివాడై ఉండేవాడు. ఇవన్నీ అనుకోడానికేగాని జరిగేవి కావు. అందుచేత ప్రకాశరావుని ప్రపంచం గుమాస్తాగానే ఎరుగును.

అతనిలోని ఆవేశం, విశాలత్వం, సూక్ష్మబుద్ధి చాలామందిలో అరుదు. అంతటి కష్టాల్లోనూ సాధ్యమైనంతవరకూ చిరునవ్వుతోనే పుగ్గోగిస్తుంటాడు. క్లబ్బులో మెంబరుకై ముఖ్యమైన రెండు మూడు పత్రికలకు చందా కడుతుంటాడు; సినిమాలకు వెళ్ళి ఆ టెక్నిక్ కొంతవరకు అర్థం చేసుకుని, కొంత పుస్తకాలలో చదివి మననం చేస్తుంటాడు. ఐతే ఇలాంటి 'లగ్జరీస్' చాలా కాలం అతనితో నడిచివచ్చినా యిక యిప్పుడు కుదరడం లేదు. ఇప్పుడు అతనికి క్లబ్బు మెంబరుషిప్పు లేదు. పత్రికలు యింటికి రావడం మానేశాయి. సినిమాలూ చాలామటుకు తగ్గిపోయాయ్. ఎంతో పూచీగా భవిష్యత్తుకోసం చేసిన 'భీమా'కి కట్టవలసిన ప్రీమియం వాయిదాలు నెలనెలా బరువై పోవడంవల్ల ఇక భరించలేక కట్టడం మానుకున్నాడు. మానేసి దగ్గర దగ్గర సంవత్సరం అవుతూంది. అంతవరకూ కట్టిన మొత్తం మాట ఏమైపోతూ ఉంది, అది ఎవరు తిన్నది?



"మీ స్టాక్ ఫైల్ ఒకసారి యివ్వండి" అంది పద్మిని

ఎంతో సరసంగా మాట్లాడ్డం అతని సొమ్ము. అతడూ మానవ మాత్రుడే గాబట్టి నూటికి మూడుపాళ్ళు అనోద్దగాని తొంభై తొమ్మిదిపాళ్ళు అతని మాటలో నిజమే ఉంటుంది. 'సత్యం బ్రూయాత్', 'ప్రియం బ్రూయాత్' అనేవి రెండూ అతనిలో ఉన్నాయి.

ఇహ—అందచందాల విషయం. దీనికి పరిమితులంటూ ఎక్కడా లేవు. ప్రకాశరావు విషయంలో గొప్ప అందానికి చోటు లేకపోయినా అతడు అనాకారి మాత్రం కాదు. అతనికున్న అందం ఏదో అతని కుంది. కాంతులు వెదజల్లే అతని కళ్ళూ, విశాలమైన నుదురూ, ప్రపంచాన్ని అర్థం చేసుకోగల అతని శక్తీ, ఎప్పుడూ చిరునవ్వు [illegible] అతని సన్నితమైన పెదవులూ, [illegible]

## భూతదయ—స్వార్థం

★

ఒక దారిలోవాడు తన గాడిదకు డబ్బు ఖర్చు లేకుండా మేత దొరికినందుకు సంతోషిస్తూ గాడిదకు దుంపలు పెడుతూన్న బాలికను చూసి యిలా అన్నాడు:

"నోరులేని జంతువు మీద నీ కెంత దయ! నిజంగా నీవు మంచిపిల్ల వమ్మాయ్. ఇంతకీ ఆ దుంప లెవరిచ్చారు నీకు?"

"మీ వెనక దొడ్లోంచి తవ్వి తెచ్చాను" అం దాపిల్ల ముక్తసరిగా.

గదకి. ఈ కాలపు కాలేజీ విద్యార్థినులకు కూడా తగకపోవు.

★

ఈ సమయం ఎనిమిదన్నర అయింది. ప్రకాశరావు ఏదో ఆలోచిస్తూ ఈజీ చైరులో కూర్చున్నాడు. ఆ గదికి అంటుకు వున్న వంటింట్లోంచి వస్తూన్న పొగ కళ్ళల్లో సూదులు గుచ్చుతూంది. ఉండగలిగినంతసేపు ఉండి, ఇక ఉండలేని పరిస్థితిలో కళ్లు గట్టిగా మూసుకుని చూపుడు వేళ్ళతో గట్టిగా రాసుకుంటున్నాడు. కళ్లంట నీరు కారుతూంటే జేబు రుమాలుతో తుడుచుకుంటున్నాడు. అలాంటి వాతావరణంలో కూడా తదేకంగా ఆలోచించడం అతనికి చేతనైన పనే.

కొంతసేపటికి తల్లి పిలిచింది—"వంట యింది—భోజనానికి లే!" అని.

"ముందు పొయ్యి ఆర్పు—నీకు పుణ్యముంటుంది" అన్నాడు ప్రకాశరావు.

అతడు లేవబోతూంటే అత్యాశ్చర్యకరమైన ఒక సంఘటన జరిగింది. పద్మిని గుమ్మం దగ్గర నుంచుని ఉంది. విభ్రాంతిపోయి ఆమె కళ్ళల్లోకి చూస్తూ కంగారుగా.

"రా—పద్మినీ—కూర్చో" అన్నాడు ప్రకాశరావు. నిజంగా ఆ వ్యగ్రతలో ఏమనాలో ఏమిటో తెలియక నాలిక ముందుకు పరుగెత్తుకు వచ్చిన ఆ రెండు ముక్కలూ పట్టుకు అనేశాడు.

పద్మిని లోపలికొచ్చి కూర్చుంది. ప్రకాశరావు తల్లి వంటింటి గుమ్మంలో నుంచుని పద్మినిని పలకరించింది.

"ఈ టైముకి పద్మిని పక్కమీంచే పోతూ—అప్పుడే ముస్తాబై ఎక్కా వచ్చిందే" అనుకున్నాడు ప్రకాశరావు.

"ఎంతసేపట్నుంచి అలా నుంచున్నావు పద్మినీ—ఏదో దారితప్పి వచ్చినట్టున్నావే" అన్నాడు చిరునవ్వు నవ్వుతూ ప్రకాశరావు.

"వంటయిందని పిన్నిగారు చెప్పడం విన్నాను" అంది పద్మిని.

ఐతే—పొయ్యి ఆర్పు నీకు పుణ్యముంటుందని తా నన్నమాట పద్మిని విన్నదన్నమాటే అనుకున్నాడు ప్రకాశరావు.

ఆ మాట ఆమె విన్నదనే ఇదికన్న ఆమె వచ్చేవేళకి పొగ బాధ లేకుండా పోయింది గదా అని సంతోషించాడు. వీటన్నిటికి పది సెకండ్ల కాలం కూడా పట్టలేదు.

ఈ వ్యవధిలోనే ఆలోచించుకు అన్నట్టుగా అంది పద్మిని 'దారితప్పి రాలేదు—కోరుండే వచ్చాను' అని.

"ఏమిటో ఆ కోర్కె" అని ప్రకాశరావుకి అనిపించింది.

"ఏమిటి విశేషం" అని కొద్దిగా నవ్వుతో అడిగాడు.

పద్మినికి ఏమి జవాబివ్వాలో అర్థం కాలేదు. నిజానికి జవాబు ఏదీ సిద్ధంగా లేదు కూడాను. ఊరికే నేలకేసి చూసి చిరునవ్వు నవ్వుతూ ఆమె అంది: 'మీ ఇల్లు ఒకసారి చూసిపోదామని...' అంది.

ఆ మాట వట్టిదని ప్రకాశరావుకి తట్టింది.

"చాలా సంతోషం....ఒక అపూర్వమైన ఉద్దేశం కలిగింది నీకు—పద్మినీ—మా యిల్లు చూడ్డాని కేముందీ—ఇదుగో ఈ ప్రక్కనే వంటిల్లు, నువ్వు కూర్చున్నది ఇది ఒక గది, ఆ బయటిది వరండా—అంతా ఇంతే!" అన్నాడు ప్రకాశరావు. పైకి చిరునవ్వు మొహం ప్రదర్శించినా లోపల చిన్నతనంగా ఉందతనికి.

"అద్దెంత?"

"ఇరవై."

"ఎన్నాళ్ళు?"

"రెండు నెలలది. అయితే నే నేమీ ఇవ్వలేదు."

"ఇంటివాడికి నచ్చచెప్పి ఒప్పించాను."

"నిజమేలే—ఆ యిరవై ఇరుకుల వాళ్ళకి యీ అద్దెన్నుల తెగ చాలకీ ఎక్కువైపోయింది—ఎందుకంటే అంతకంటే అగౌరవం ఇంకోటి లేదంటారు—మొన్న మా యింటిప్రక్క గోడౌనుకి వెయ్యి రూపాయలు ఎద్దాన్ను పుచ్చుకున్నారు. అంటే పదిహేను అద్దెన్నమాట!" అంది పద్మిని.

ఆమె మాటాడుతూంటే—'కెంట్స్ప్రిన్స్' టూత్ పేస్టు అడ్వర్టయిజుమెంట్సులో చేసే పూబోడుల పలువరుసను తలదన్నే ఆమె పళ్ళకేసి రెండుసార్లు చూశాడు ప్రకాశరావు.

ఆ చూపుని చూసి అతనికేసి చూసింది అతని తల్లి. "మా వాడు కోవచ్చు పగవా లేదు....గాని ఆ పిల్లకి టైమయిపోతోంది మరి" అన్నట్టుగా మళ్ళీ వంటింట్లోకి వెళ్ళిపోయింది.

"'ఆస్తికుడు' అన్న మీ కథానిక చదివాను. మా ఫాదరు కూడా చదివారు...." అంది పద్మిని.

"ఆఁ....? ఎలా వుంది?" అన్నాడు ప్రకాశరావు. తనను గురించి గాని, తన రచనల్ని గురించి గాని ఎవరైనా కొంచెం కదిపితేంత మాత్రంలో చలించేవాడు కాడు ప్రకాశరావు. అయినా పద్మిని పట్టున మాత్రం ఆ ప్రశ్న వేయకుండా ఉండలేకపోయాడు.

పద్మిని ఆలోచిస్తూంది.

"ఆలోచిస్తేనే గాని చెప్పడానికి వీలే నట్టుందన్నమాట!" అన్నాడు ప్రకాశరావు.

కిలకిలా నవ్వింది పద్మిని. "చెప్పమంటారా?....ఒక మోస్తరుగా ఉంది" అంది.

"చాలా సంతోషం" అన్నాడు ప్రకాశరావు.




హైదరాబాద్ బ్రాంచి:
సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు ఎదురుగా
హైదరాబాద్ (దక్కన్)

పద్మిని మనస్సు ఎందుచేతనో చివుక్కు-మంది. "ముకుందరావు అస్థిత్వాన్ని ఇంకా చిత్రించవలసింది....సమగ్రంగా లేదు" అంది.

"సమగ్రంగా రాయడానికి నేనింకో రెండేళ్లు ఇలా గడపాలి" అన్నాడు ప్రకాశరావు.

అర్థమయింది పద్మినికి.

"అన్నే — ఊరికే అన్నాను. కథానిక ఈ రీతిగా క్రమంగా ఉంది. 'కథానిక అంటే అదే' అన్నారు మా నాన్నగారు" అన్నది పద్మిని.

"ఊరికేనే అంటే ఖరవా లేదు. ఉన్నది లేనట్టూ, లేనిది ఉన్నట్టూ అనడం కంటే ఉన్నది ఉన్నట్టు ఊరికే అన్నా ఖరవా లేదు" అన్నాడు ప్రకాశరావు.

అంటూనే — "ఇప్పుడే వస్తాను....రెండు నిమిషాలు...." అంటూ వీధి గుమ్మంవైపు వెళ్లాడు.

పద్మిని ఇల్లంతా పరిశీలిస్తోంది. ఈజీచైరుకి తలదిక్కు-న గోడకున్న ఇనుపకేసులో నాలుగు వరసల నిండు పుస్తకాలు కనుపించాయి. టాల్‌స్టాయ్, గోర్కీ, శరత్ బాబు, ప్రేమ్ చందు మొదలైనవాళ్లు వ్రాసిన పుస్తకాలను చూసింది. కుర్చీకి అవతలవైపునున్న చిన్న టేబిలుమీద ఒక అట్ట, నాలుగు తెల్ల కాగితాలు, వాటిమీద మూతతీసి ఉంచేసిన పెన్నూ కనుపించాయి. కాగితాల్ని తీసింది. 'ఎంపక్క-గణి' అన్న హెడ్డింగూ, దానికింద రెండు పేరాల వ్రాతా, చూసింది. "అతడు ప్రశ్నించగానే ఆమె...." అన్న దగ్గర ఆగిపోయింది ఆ రచన. తను కూచున్న చోటుకి వంటింట్లోవున్న చిన్న అటక కనిపిస్తోంది. దానిమీద మూడంటే మూడే కప్పులున్నాయి. గోడకున్న బెడ్ రూమ్ లాంపు చిమ్నీ సగం చితికివుంది. ప్రకాశరావు తమ్ముడొకడూ, చెల్లెలొకతె అక్కడ ఆడుకుంటున్నారు. కాళ్ళ, ముఖాలు వికారంగా, తీర్చిదిద్దినట్టు వున్నా లేమిని ప్రదర్శిస్తున్నాయి. ఆ పిల్ల పచ్చని శరీరానికీ, ఆ 'పెర్సనాలిటీ'కీ ఆమె తను కట్టేంతటి విలువైన బట్టలు కట్టిస్తే మహారాజు బిడ్డలా వుంటుందికదా అనుకుంది పద్మిని. గోడమూలకి ఉన్న ప్రకాశరావు చెప్పు జోడు ఒక పక్క తెగివుంది. ఇవన్నీ ఆమె చూసింది. చూసిందనడం సబబు కాదు — పరీక్షించింది. ఒక్క-సారి అనుకుంది "వీళ్ళకి డబ్బు ఒకటే కరువైంది" అని.

ప్రకాశరావు ఫ్లాస్కు-తో టీనీ పట్టుకొచ్చాడు. రెండు కప్పుల్లోపోసి ఒకటి పద్మినికిచ్చి, ఒకటి తను తీసుకున్నాడు. పద్మిని ఏమీ మాట్లాడకుండా కప్పుని పెదాలదగ్గర పెట్టుకుంది. 'ఎందుకీ శ్రమ?' అని కూడా ఆమె అనలేదు. కారణం తెలియదు మరి!

ఈ అతిథిని, సంగతి కనిపెట్టిన ప్రకాశరావు తల్లి 'ఏదో గౌరవం నిలబెట్టాడు' అని వంటింట్లోంచే సంతోషించింది.

మరో రెండు నిమిషాల్లో పద్మిని సీతాకోకచిలుకలా వెళ్ళిపోయింది.

అన్నం తింటూంటే ప్రకాశరావుని అడిగింది తల్లి "చిత్రంగా నవ్వుంది— ఎందుకొచ్చిందిరా పద్మిని?" అని.

"అదే నాకూ అర్థం కాలేదు — నా కథానిక బాగుందని చెప్పడానికి వచ్చివుంటుంది" అన్నాడు ప్రకాశరావు.

"వాజమ్మలా వున్నావే.... అంతమాత్రానికే అది దిగబడుతుందిరా?....అందులోనూ పద్మినిలాంటి పిల్ల!" అంది తల్లి.

ప్రకాశరావు సాఫీగా అన్నాడు :

"అమ్మా! పద్మినిని అర్థం చేసుకోడం అంత సులువైన పనిగాదు. ఈనాటికి నాకు కొంత అర్థమయింది. పెళ్లి అయేలోగా ఏదో సరదాకని ఉద్యోగంలో చేరింది. పెళ్ళయిన మరుక్షణం ఇక చెయ్యదు. ఆడవాళ్ళు ఉద్యోగాలు చెయ్యాలని ఆమె ఎప్పుడూ అనదు. బాధపడుతూన్న మనుషుల్ని చూస్తే పద్మినికి చెప్పరాని గౌరవం. ఆమెకు డబ్బు కంటె విలువైనది మాటా, నిజాయితీనూ. నిజానికి ఆమె దృష్టిలో అన్నిటికంటే అధమమయింది డబ్బే అనుకుంటాను. అలాగని డబ్బు విలువ తెలియంది కాదామె. వాళ్ళకీ మనకీ బాదరాయణ సంబంధం కూడా ఉందని ఇప్పటికీ వాళ్ళకి గుర్తుంది. పదిహేనేళ్ళక్రితం నాన్నగారు ప్రొఫెసరుగారికి ప్రాణదానం చేశారన్న అభిమానం వాళ్ళలో అంతరించలేదు. నేనన్నా, సుబ్బన్నా, మొత్తంమీద మన కుటుంబం అంటేనే పద్మినికి ఒక మమత్కార భావం వుంది. నేనామెను ఎన్నో సార్లు పలకరించి మాట్లాడాను. పరీక్షించి చూశాను. నా పరీక్ష సరైనదైతే నేనన్న ఈ మాటలన్నీ ముమ్మాటికీ నిజం. నా పరీక్ష ఎటూ

## నిదర్శనం

*

శస్త్ర చికిత్స తర్వాత తెలివి వచ్చి యేవిధంగా కోలుకొన్నదీ ఒక రోగి నర్సుతో యిలా చెప్పింది:

"నేను నడుస్తూన్నట్టూ, అది యెంతో అందంగా వున్నట్టూ తోచింది. నేను స్వర్గంలో వున్నట్టు ఆనందించాను మొదట. కానీ నా యెదుట నీవు కనబడటంతోనే నేను స్వర్గంలో లేననిపించింది."



## అతి తెలివి

నాలుగు సంవత్సరాల కూతురును కిండర్ గార్డెన్ స్కూలులో చేర్పించాలనే వుద్దేశ్యంతో ఒక యిల్లాలు, వుపాధ్యాయినితో యిలా అంది:

"అమ్మాయి చాలా తెలివైంది. అయిదు సంవత్సరాల పిల్లల పరీక్ష కూడా మా చిట్టి యిట్టే పాసు కాగలదు."

ఉపాధ్యాయిని పిల్లను పరీక్షగా చూచి యిలా అంది:

"ఏదమ్మాయీ, కొన్ని మాటలు చెప్పు?"

"ఎట్టి అసంబద్ధమైన మాటలే?"

ఉంటేనో మన్నాయనిది కాదు" అని ఆపుచేశాడు ప్రకాశరావు.

* * *

ఆ రోజు శనివారం. నెలాఖరు రోజులు.... తొమ్మిదిన్నర దాటింది. పద్మిని టాయిలెట్ అయి ఆఫీసుకి బయల్దేరబోతూంటే ప్రకాశరావు తల్లి గుమ్మంలో ఎదురయింది.

తనకు పద్మిని ఎదురయినందుకు ప్రకాశరావు తల్లి ఒకవిధంగా సంతోషించింది.

"ఏమిటి పిన్నిగారూ—ఇలా వచ్చారు?" అని అడిగింది పద్మిని.

వచ్చిన పనిని చెప్పడానికి ప్రకాశరావు తల్లికి అభిమానం దెబ్బతింది. చివరికి అంది—

"ఒక అర్థడు బియ్యంకోసం వచ్చాను. మీ అమ్మగారు లోపల ఉన్నారా?" అని.

పద్మినికి అర్థమయింది పరిస్థితి. "ఎప్పుడు ఈమె బియ్యం పట్టుకెడుతుంది—ఎప్పుడు వండుతుంది—ఎప్పుడు ప్రకాశరావుని ఆఫీసుకి పంపుతుంది?"—అని ఆమెకు ఆశ్చర్యం కలిగింది.

తక్షణం ఆమె చేతిలోని సంచీ తీసుకుని లోపలికి పరుగెత్తి అర నిముషంలో తిరిగొచ్చి ఆమె చేతికి బరువైన సంచీ అందించింది.

ప్రకాశరావు తల్లి యింటికొచ్చి కొలుచుకుంటే అవి కుంచెడున్నాయి. బియ్యం ఎక్కణ్ణుంచి తెచ్చావని ప్రకాశరావు అడగలేదు ఆమె చెప్పలేదు.

* * *

ఆఫీసు క్లాక్ పదకొండు కొట్టింది.

పద్మిని హృదయం ప్రకాశరావుకోసం ఎదురుచూస్తోంది. ఆ చూపుల్ని కనిపెడుతూంది ఆఫీసంతాను.

మరో పది నిముషాలకి కూడా ప్రకాశరావు రాకపోవడంవల్ల పద్మినికి ఏమిటో పిచ్చెత్తినట్టు అయింది. అతడు కూర్చునే కుర్చీవైపు ఒకసారీ, అతడు రాబోయే గుమ్మంకేసి ఒకసారీ చూస్తూంది.

పదకొండూ పదహారుకి ప్రకాశరావు ఒక దూసిన కత్తిలా ఆఫీసులో వాలాడు. పద్మిని టైము చూసింది. ఆమె ముఖం వికసించింది.

* * *

సాయంకాలం అయింది. బీచిలో చల్లగాలి పీలుస్తున్న ప్రకాశరావుకి తన పేరెట్టి ఎవరో పిలుస్తున్నట్లవగా వెనక్కి తిరిగి చూశాడు. పద్మిని ప్రత్యక్షమయింది. ప్రకాశరావు గుండెలు తట తట కొట్టుకున్నాయి. ఇద్దరూ ఏకాంతంగా కలుసుకోడం అదే ప్రథమం. పద్మిని వచ్చి అతని ప్రక్కనే కూచుంది.

"నే నిక్కడ కొచ్చానని నీ కెలా తెలుసు?" అన్నాడతను.

"కనిపెట్టి తెలుసుకున్నాను—ఏం! తప్పా?" అన్నది పద్మిని.

ఆ మాటలలో చనువూ, చొరవా కనిపించినై ప్రకాశరావుకి.

"నే నొక విషయం నీతో చెప్పాలని వచ్చాను.... చెప్పమన్నావా?" అన్నదామె.

"చెప్పు" అన్నాడతను.

"నా జీవితం పునీతమైంది. ఎక్కడో రాజోద్యానవనంలో ఉండవలసిన పువ్వు గడ్డిబీడులో పూసింది. అంతే—నిన్ను నేను ప్రేమిస్తున్నాను. నువ్వు నన్ను స్వీకరిస్తే నేను కోరుకొనే దింకేమీ లేదు" అంది పద్మిని.

ప్రకాశరావుకి ఒళ్ళు జలదరించింది. కళ్ళు చెమర్చినై. అయితే ఆమె అలాంటి సంభాషణ జరుపుతుందని అతనికి ఎలాగో ఒక్క రెండు నిముషాల క్రితమే స్ఫురించి ఉండడం

## 'కీ ఇస్తే?'

"ఎనిమిది రోజుల గడియారం—అంటే యేమిటి?" అని అడిగింది ఒక యిల్లాలు.

"కీ యివ్వకుండా యెనిమిది రోజులు పని చేస్తుందండి" అన్నాడు గడియారాల షాపు వాడు.

"అయితే కీ యిస్తే యింకా యెంతకాలం పని చేస్తుంది?" అని అడిగిందామె.

వల్ల చెమటలు మాత్రం పొయ్యలేదు. ఇంతకీ ఆమె అభ్యర్థనకి ఎలా "రెస్పాండ్" చెయ్యాలో అతనికి అంత చప్పున తట్టలేదు.

"ఏమంటావ్?" అంది పద్మిని.

"నువ్వాటికి నాకు సమ్మతమే పద్మినీ—అందుకు సందేహం లేదు. అయితే మనం చేతులు కలుపుకోనే ముందు నే నొకటి అడుగుతాను. అందుకు నువ్వు జవాబు చెప్పాలి" అన్నాడు ప్రకాశరావు.

"అడుగు" అంది పద్మిని.

"పద్మినీ... నా పరిస్థితులు నువ్వెరుగనివి కావు...." ఇంకా ఏదో అతను అనబోతూంటే మధ్యలోనే ఆమె అంది—

"నీ పరిస్థితులు నీకంటె నాకెక్కువ బాగా తెలుసు. నా దృష్టిలో లేమిలో ఉన్న విలువ ఐశ్వర్యానికి లేదు. ఇంతకీ ఒక వ్యక్తిని డబ్బుదృష్ట్యా తూచి లెక్క కట్టడం నే నొప్పుకోను; నేను సహించలేను కూడా. ఐహికంలో సుఖపడదలచినవాళ్ళు దీన్ని కొందరు చెప్పుకోక పోవచ్చు. దానిని నేను లెక్క చెయ్యను. లేమి ఒక వ్యక్తిని తీర్చిదిద్దినట్లు ఐశ్వర్యం చెయ్యలేదు. లేమిలో ఉన్న మాధుర్యం సుఖంలో ఎక్కడుంది? ప్రపంచానికి నిలాంటి వాడే ఆదర్శం చూపగలడు........"

పద్మినిని పూర్తిగా చెప్పనివ్వలేదు ప్రకాశరావు.

"బాజా బజంత్రీలు తరువాత—ముహూర్తం ఇప్పుడే" ఆమె చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుంటూ అన్నాడు ప్రకాశరావు. ★